ప్రజాశక్తి
మంగళవారం 5 ఆగస్టు 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విచ్చలవిడిగా మద్యం

- రోడ్లపై మందుబాబులు వీరంగం
- నిబంధనలకు నీళ్లొదిలి దుకాణాలకు లైసెన్స్‌లు
- పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు
- పలుచోట్ల 24 గంటలూ అందుబాటులో మద్యం

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరంలో మద్యం ఏరులై పారుతోంది. అటు ప్రభుత్వాన్ని, ఇటు సంబంధిత అధికారులను రాజకీయ, ఆర్థిక అండదండలతో కట్టడి చేస్తూ ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు చేస్తూ అడ్డగోలుగా వ్యాపారం సాగిస్తున్నారు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో నెలకు రూ.100 కోట్ల వరకు మద్యం వ్యాపారం నడుస్తుందని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. అధికారికంగా వెల్లడించే సమాచారానికి, అడ్డగోలుగా అడ్డూ అదుపు లేకుండా నడుస్తున్న వ్యాపారం తీరును పరిశీలిస్తే దీనికి రెండు రెట్లు అదనంగా నడుస్తుందని విధితమవుతుంది. విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా 130 స్టార్ బార్స్, విజయవాడ మూడు నియోజకవర్గాల పరిధిలో 57 మద్యం షాపులు నడుస్తున్నాయి. పశ్చిమ 17, భవానీపురం 17, తూర్పు సిటీ పరిధిలో 23 షాపులు నడుస్తున్నట్లు అధికారుల రికార్డులు విధితం చేస్తున్నాయి. అయితే మద్యం షాపుల పరిసర ప్రాంతాల్లో బెల్టు షాపులు కూడా పుట్టగొడుగుల్లా వెలిసి పెద్ద ఎత్తున సరుకు అమ్మకాలు జరుగుతుండటం బహిరంగ రహస్యం. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం గుడి, బడి, జనం రద్దీ ప్రాంతాలతో పాటు సెన్సిటివ్ ఏరియాల్లో మద్యం షాపులకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా వాటన్నింటికీ తిలోదకాలిచ్చిన ప్రభుత్వం, అధికారులు రాబడే ధ్యేయంగా విచ్చలవిడిగా షాపులకు లైసెన్స్‌లిచ్చారనే విమర్శ లేకపోలేదు. కృష్ణలంకలో (మిగతా 2లో)

మైలవరం నారాయణ పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

'తల్లికి వందనం' కోసం ఆందోళన

నారాయణ స్కూల్ వద్ద తల్లిదండ్రులు బైఠాయింపు

ప్రజాశక్తి-మైలవరం: తల్లికి వందనం నగదు జమ కాలేదని తల్లిదండ్రులు రోడ్డెక్కారు. మైలవరం నారాయణ పాఠశాల ప్రిన్సిపల్, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తల్లికి వందనం డబ్బులు పడలేదని సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పాఠశాల గేటు వద్ద కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. తల్లికి వందనం రానివారు ఎవరైనా ఉంటే మరలా ఆధార్ చెక్ చేసుకుని సచివాలయంలో సరి చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీంతో మైలవరం నారాయణ పాఠశాలలోని 200 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బులు జమ కాలేదని యాజమాన్యం దృష్టికి (మిగతా 2లో)



సభలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

చిరస్మరణీయులు వెంకటకృష్ణారావు

శత జయంతి వేడుకల్లో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పెను ఉప్పెనకు ధ్వంసమైన దివిసీమను పునర్నిర్మించిన మండలి వెంకటకృష్ణారావు చిరస్మరణీయులని డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణంరాజు అన్నారు. మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం అవనిగడ్డలో నిర్వహించారు. ముందుగా వంతెన సెంటర్లో మండలి వెంకటకృష్ణారావు కాంస్య విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ క్షేత్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని, స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగువారి అందర్నీ ఏకం చేసిన మహనీయుడు వెంకటకృష్ణారావు అన్నారు. ఆయన స్ఫూర్తితో తెలుగు భాష (మిగతా 2లో)

మరో విద్యుత్ బాదుడుకు రంగం సిద్ధం

- స్మార్ట్ మీటర్లతో శాశ్వత దోపిడీ
- నేడు విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లపై ఆందోళనలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

విద్యుత్ భారాలను ప్రజలకు వివరిస్తున్న సిపిఎం నేత బాబూరావు, తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం మరో విద్యుత్ బాదుడుకు రంగం సిద్ధం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 61వ డివిజన్, శాంతినగర్ పలు ప్రాంతాల్లో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు సోమవారం ఇంటింటికి తిరిగి విద్యుత్ అదనపు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ గతంలో వేసిన సర్దుబాటు ఛార్జీలు, కొత్తగా వేయనున్న ట్రూ అప్ ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు నత్తనడకన సాగుతుండగా, భారాలు వేగంగా మోపుతున్నారని విమర్శించారు. డివిజన్‌లో ఉంటున్న ఎ.లక్ష్మమ్మకు అసలు విద్యుత్ బిల్లు రూ.147, ఇతర సర్దుబాటు ఛార్జీలు రూ.777 మొత్తం కలిపి రూ.964 విద్యుత్ బిల్లు వచ్చిందని, బిల్లుపై అదనపు ఛార్జీలు 525 శాతం పెరిగాయని, జమ్ముల వెంకటేశ్వరరావుకు బిల్లు రూ.277 , అదనపు ఛార్జీలు రూ.361, మొత్తం బిల్లుబి రూ.638 వచ్చిందని, అదనపు ఛార్జీలు 130 శాతం పెరిగాయని తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. 2019-24లో వినియోగించుకున్న విద్యుత్‌పై మళ్లీ ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.12,717 కోట్ల భారం మోపుతూ పంపిణీ సంస్థలు ప్రతిపాదనలు సిద్ధం చేశాయని, విద్యుత్ నియంత్రణ మండలి దీనిపై ప్రజాభిప్రాయం సేకరిస్తుందని తెలిపారు. 2022-23కు సంబంధించి ఇప్పటికే 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలు మోపి వసూలు చేస్తున్నారన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో 32 వేల కోట్ల రూపాయలు భారం వేసిందని కూటమి నేతలు (మిగతా 2లో)

అంగన్వాడీల వినూత్న నిరసన

సిడిపిఒలకు సెల్‌ఫోన్లు తిరిగి అప్పగింత

రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అంగన్వాడీల నిర్వహణకు 5జి నెట్వర్క్ ట్యాబులు ఇవ్వాలని, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వినూత్న నిరసన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న ప్రధానమంత్రి మాత వందన యోజన పథకం పనులను నిలుపుదల చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లను తిరిగి ఐసిడిఎస్ కార్యాలయాల్లో సిడిపిఒలకు అప్పగించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని జిల్లా ఐసిడిఎస్ విజయవాడ అర్బన్ ప్రాజెక్టు, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఒ కార్యాలయాలు, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా కంకిపాడు, మొవ్వ, పామర్రు తదితర ప్రాంతాల్లో సెల్‌ఫోన్లను తిరిగి అప్పగించారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలు జరిగాయి.

పామర్రులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

... వార్తలు లోపలి పేజీల్లో

వార్త 3లో

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

దేశభక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

మొదటిపేజీ తరువాయి

మరో విద్యుత్ బాదుడుకు రంగం సిద్ధం

నాడు విమర్శించారని, కూటమి పాలనలో సంవత్సర కాలంలోనే రూ.30 వేల కోట్ల భారం వేయటం దుర్మార్గమని అన్నారు. సగటున ప్రతి కుటుంబంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల రూపాయల అదనపు భారం మోపారన్నారు. ఏనాడో వాడుకున్న కరెంటుకు సర్దుబాటు ఛార్జీలు వసూలు చేసే విధానం దుర్మార్గపూరితమని, ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భారాలకు తోడు స్మార్ట్ మీటర్లు బిగిస్తూ వినియోగదారులను శాశ్వతంగా దోపిడీ చేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అందుకే ప్రజలు ఉద్యమించాలని, స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా 5వ తేదీ మంగళవారం విద్యుత్ కార్యాలయాల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నేతలు బి.రమణరావు, సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు వెంకటకృష్ణారావు

పట్ల మక్కువతో మండలి బుద్ధప్రసాద్ చేస్తున్న కషి అభినందనీయమన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం బుద్ధప్రసాద్ చేస్తున్న కృషికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌చ ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు, విద్యుత్ నియంత్రణ మండలి మాజీ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ కేడిసిసి బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, యువ నాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

7న ఎం.ఎస్.స్వామినాథన్ శత జయంతి సభ

ప్రజాశక్తి-విజయవాడ: హరిత విప్లవకారుడు, జాతీయ రైతు కమిషన్ ఛైర్మన్ ఎం.ఎస్.స్వామినాథన్ శత జయంతి సభ ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి కౌలు రైతుల సంఘం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ఈ సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఆచార్య రంగా యూనివర్సిటీ స్పెషల్ సైంటిస్ట్ ప్రసాద్, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఎన్.వేణుగోపాలరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు తదితరులు పాల్గొంటారని తెలిపాయి.

పేదరిక నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-విజయవాడ: దీన్-దయాళ్ అంత్యోదయ జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (డిఎవై-ఎన్‌యుఎల్‌ఎం) డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ యాదవ్, మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలపై విఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో డిఎవై-ఎన్‌యుఎల్‌ఎం కార్యక్రమాల ప్రగతిని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ మెప్మాలో డిజిటల్ ఇనిషియేటివ్ లు చాలా బాగున్నాయని, జీవనోపాధి కార్యక్రమాలు తప్తి కాంటీన్, రాపిడో వెహికల్, స్మార్ట్ స్ట్రీట్, రిటైల్ సెక్టార్ చాలా బలంగా ఉన్నాయని, ఇదే విధంగా కషిచేసి పట్టణ పేదరిక నిర్మూలనకు కషిచేయాలని అభిలషించారు.జాతీయ పట్టణ జీవనోపాదుల మిషన్ అమలు చేస్తున్న పలు పథకాలు దేశంలోనే ఎపి రాష్ట్రం ఎప్పుడూ మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. ఎన్నో సామాజిక, ఆర్థిక మోడల్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెలకొల్పిందన్నారు. వల్నరబుల్ కమ్యూనిటీ , గిగ్ వర్కర్ లను సంఘాలను ఏర్పాటులో విజయవాడ ముందుందని తెలిపారు. నేషనల్ అర్బన్ లైవ్ అడ్మిషన్ లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ లో పైలెట్ ప్రాజెక్టు లో నిర్వహించనున్న లేబర్ చౌక్లు, షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్ లెస్, సిటీ లైవ్లీహుడ్ సెంటర్స్, కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్ట్రీట్ వెడ్డింగ్ జోన్, స్ట్రీట్ షెల్టర్, సుయోగ్ సెంటర్ అంశాలపై ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి. వెంకటనారాయణ వివరించారు. ఈ సమావేశంలో స్టేట్ మిషన్ మేనేజర్లు రంగాచార్యులు, ఎన్ఎన్ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా అర్జీలు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అందే వినతులకు నిర్ణీత గొడవలోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ప్రజల నుండి 147 వినతులను స్వీకరించారు. తొలుత పిజిఅర్ఎస్ ఆర్జీల పరిష్కారం పై శాఖల వారిగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో నమోదయ్యే అర్జీలు పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యలంకుదురు గ్రామం కాపురస్తులు బోడా హేమంత్, తండ్రి శ్రీనివాసరావు, వయసు. 31 సంవత్సరాలు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, ఇంటి స్థలం కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 1568/1989 (ఏలూరు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్) లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు, ది 31-07-2025 న ఉయ్యూరు వెళ్తుండగా నా హ్యాండ్‌బ్యాగ్‌తో పాటు పోయింది. దొరికిన వారు దయచేసి ఈ ఫోన్ నంబర్ కి (63023 83269) కాల్ చేయగలరు.అందచేసి తగిన బహుమతి పొందగలరు.

బోడా హేమంత్, తండ్రి.శ్రీనివాసరావు
డోర్.నం.19-143, ఫ్లాట్ నం.FF-3,
ఫస్ట్ ఫ్లోర్, మాదు తిరుపతిరావు నగర్,
యలంకుదురు గ్రామం,
పెనుమలూరు మండలం, కృష్ణా జిల్లా.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.262/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Uppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE IN ORDER 21. R.106 OF C.P.C

R-14: Devineni Rajeswari, D/o. Raja Reddy, Vijayawada, Krishna Dist.
R-15: Devineni Srinivasa Babu, S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.
R-16: Devineni Santa Latha S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.
R-17: Devineni Hyma S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.

Whereas the above decree holder has instituted the above E.A.262/24 under 0.21.R.106 of CPC to setaside the dismissal/default order dated **08-02-2019** in the above E.P.174/05. The said E.A.262/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.262/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025
Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20,
Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.243/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE SEC.5 OF LIMITATION ACT)

R-14: Devineni Rajeswari, D/o. Raja Reddy, Vijayawada, Krishna Dist.
R-15: Devineni Srinivasa Babu, S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.
R-16: Devineni Santa Latha S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.
R-17: Devineni Hyma S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.

Whereas the above decree holder has instituted the above E.A.243/24 under Sec. 5 of Limitation Act to condene delay of 1739 days to setaside the above E.P.174/05. The said E.A.174/05. The E.A.243/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30A.M.** to answer the same failing which the E.A.243/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025
Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20,
Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.263/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE IN ORDER 22 R.9 OF C.P.C

R-14: Devineni Rajeswari, D/o. Raja Reddy, Vijayawada, Krishna Dist.
R-15: Devineni Srinivasa Babu, S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.
R-16: Devineni Santa Latha S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.
R-17: Devineni Hyma S/o. Raja Rao, R/at. Vijayawada, Krishna Dist.

Whereas the above decree holder has instituted the above E.A.263/24 under 0.22.R.106 of CPC to setaside the order of abatement came into existance by **28-08-11** for non filling of application under O.22 R.3of C.P.C. to add him as the 2nd DHR in the above E.P.174/05. The said E.A.263/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.263/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025
Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20,
Lalitha Nagar, Visakhapatnam.

'తల్లికి వందనం' కోసం ఆందోళన

తీసుకువెళ్లారు. అప్పుడు ప్రిన్సిపాల్ నిర్లక్ష్య సమాధానం వల్ల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. నెల రోజులు గడువు ఇవ్వాలని ప్రిన్సిపల్ కోరాటంతో తల్లిదండ్రులు ఆందోళన విరమించారు. పాఠశాలల నుండి విద్యార్థుల డేటాను ఎంఇఒ కార్యాలయానికి, అక్కడ నుంచి ఉన్నతాధికారుల వద్దకు పంపాల్సి ఉంది. అయితే అపార్ ఐడి, జనరల్ ప్రొఫైల్ (ఇపిజిపి) నమోదు చేయకపోవడం, విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధించి ఆధార్ నెంబర్లను తప్పుగా నమోదు చేయడం వల్ల విద్యార్థులకు సంబంధించిన డేటా ఎంఈఓ కార్యాలయానికి చేరలేదు. దీంతో మైలవరం నారాయణ పాఠశాలలోని 200 మందికి పైగా అనర్హుల జాబితాలో ఉండటంతో అధికారులను తల్లిదండ్రులు సంప్రదించటంతో విషయం బయటకు వచ్చింది. పాఠశాల యాజమాన్యం చేసిన తప్పుకు తాము నష్టపోయామని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. రెండు గంటలకు పైగానే ప్రిన్సిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆమె మాటను వినని తల్లిదండ్రులు గేటు వద్దనే నిరసన తెలిపారు. కొంత సమయానికి ఏజీఎం హరీష్, జిఎం మురళీకృష్ణ, టిడిపి నాయకులు లంక లితీష్ విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చలు జరిపారు. ఈ నెల 17వ తేదీలోపు అందరికీ తల్లికి వందనం డబ్బులు జమ అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

బ్యాంక్ పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లు పోయినవి

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామంలో 3వ వార్డుకి చెందిన తుంగల శశాంక్‌బాబు, తండ్రి : ప్రసాదరావుకు చెందిన బ్యాంక్ పాస్‌బుక్‌లు మరియు చెక్‌బుక్‌లు పోయినవి. ఇటీవల ఇంటి వద్దనుండి ద్విచక్రవాహనంపై ఇండియన్ బ్యాంకుకు వెళుతుండగా వాహనం వెనుక హుక్కుకి తగిలించిన బ్యాగ్ మార్గమధ్యంలో పడిపోయినది. అందులో ఇండియన్ బ్యాంకు పాస్‌బుక్ నెం. 70524180676, చెక్‌బుక్కు నెం. 52101901, స్టేట్ బ్యాంక్ పాస్‌బుక్ నెం. 11330692197, చెక్కు బుక్కు నెం. 520002683, యూనియన్ బ్యాంక్ పాస్‌బుక్ నెం. 228812010001719, చెక్కుబుక్ నెం. 500181 77240, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పాస్‌బుక్ నెం. 521026056, చెక్కుబుక్ నెం. 517804102 మొత్తం అవనిగడ్డ బ్రాంచ్‌లలో పాస్‌బుక్‌లు, చెక్కుబుక్‌లు కలిగిన బ్యాగ్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా సెల్ నెం. 8099957888కు ఫోన్ చేసి చెప్పగలరు.

ఇట్లు
తుంగల శశాంక్‌బాబు, తండ్రి : ప్రసాదరావు,
3వ వార్డు, అవనిగడ్డ. సెల్ : 8099957888

విచ్చలవిడిగా మద్యం

మద్యం షాపుల వల్ల నిత్యం అల్లర్లు పెరిగిపోతున్నాయి. పలు షాపుల యజమానులు పైస్థాయిలో తమకున్న రాజకీయ, ఆర్థిక అండతో నాసిరకం మద్యాన్ని కూడా విక్రయిస్తూ భారీ స్థాయిలో సొమ్ము చేసుకుంటున్నారని మద్యం ప్రియుల నుంచి తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఒక బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో పీకల్లోతు తాగిన వ్యక్తిని తెల్లారి ఆరేడు గంటల సమయంలో అటుగా వెళ్లేవారు చూసి అప్పటికే ప్రాణం పోయినట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇదే పరిస్థితి నగరంలోని పలు మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ల వద్ద ఏదో ఒక చోట నిత్యం నెలకొంటూనే ఉంది. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మద్యం వ్యాపారం చేయాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నా సమయపాలనకు తిలోదకాలిచ్చిన మద్యం షాపుల యజమానులు వారు ఆడిందే ఆట... పాడిందే పాట అన్న చందంగా రాత్రిపగలు అనే తేడా లేకుండా 24 గంటలూ నగరంలో మద్యం ఏరులై పారుతుంది. పిఎన్ బస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న బార్ అండ్ రెస్టారెంట్, కృష్ణలంక సత్యం హోటల్ సమీపంలో, పటమట, ఇతర ప్రాంతాల్లో మద్యం విక్రయాలకు సమయం పాలన అంటూ లేదని మద్యం ప్రియులు బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి దాటినా, తెల్లవారుజామున మూడు గంటల నుంచి మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటే నగరంలో మద్యం వ్యాపారం ఎలా నడుస్తుందో ఇట్టే అర్ధమవుతుంది. వీటితో పాటు పిఎన్ బస్‌స్టేషన్, కృష్ణలంక అనుకుని ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతం ఏరియాలో మందుబాబుల ఆగడాలు, గంజాయి మత్తులో వీరంగం చేస్తూ జోగుతున్న వారి వల్ల మహిళలు, ఇతర ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వేళాపాళా లేని మద్యం అమ్మకాలను నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యలగందుల ఉష** భర్త : **యలగందుల ప్రసన్నకుమార్, వయస్సు** : 35సం॥లు, **నివాసం:** ఇ.నెం. 8-113, లింగాల గ్రామం, వత్సవాయి మండలం యన్.టి.ఆర్.జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారు, వత్సవాయి మండలం, లింగాల గ్రామపంచాయితీ లిమిట్స్‌లోని లింగాల గ్రామ రెవిన్యూ పరిధిలోని ఆర్.యస్.నెం. 86/2 దాఖలా 152 చ॥గ॥ స్థలములో అందులో గల డోర్ నెం.2-66రు, **డాక్యుమెంట్ నెం. 4435/202** గల ఆర్‌సిసి నాలుగు గదుల డాబా ఇల్లు మరియు కప్పు, కలప, తలుపులు, దర్వాజలు, కిటికీలు, లెట్రిన్, బాత్రూం, కరెంటు సర్వీసు, యావత్తు వైర్ ఫిటింగ్ గల స్థిరాస్థినకు హద్దులు:**తూర్పు** : రోడ్డు, **దక్షిణము** : యలగంతుల పవన్‌కుమార్ గారి ఇల్లు, **పడమర**: పిట్లపిచ్చి సత్యం గారి ఇల్లు, **ఉత్తరము**: తాళ్ళూరి రంగారావు గారి ఇల్లు.

రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, జగ్గయ్యపేట, సెల్ :9848412620

గ్రామపంచాయతీ కార్యాలయం - గన్నవరం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **100/2025** తేది : **04-08-2025**

వ.నెం.	పనివివరము	డిపాజిట్	టెండరు తేది
1.	సచివాలయం-1,2,3,4 సిసి కెమెరాల ఏర్పాటు	5000/-	07-08-2025

నోట్ : టెండరు ది. 07-08-2025వ తేదీ మధ్యాహ్నం 12-30 గం.లకు తెరువబడును.

ఎస్.చెన్నకేశవరావు,
పంచాయతీ సెక్రటరీ
గ్రామపంచాయతీ, గన్నవరం

గ్రామపంచాయతీ కార్యాలయం - గన్నవరం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **99/2025** తేది : **04-08-2025**

వ.నెం.	పనివివరము	డిపాజిట్	టెండరు తేది
1.	పారిశుధ్య సిబ్బంది - మగవారికి ఖాకీబట్టల సరఫరా మనిషికి ఒకరికి - 2 జతలు క్వాంటిటీ - 64×2	2000/-	07-08-2025
2.	ఆడవారికి - మనిషికి ఒకరికి - 2 జతలు క్వాంటిటీ - 31×2		07-08-2025

నోట్ : టెండరు ది. 07-08-2025వ తేదీ మధ్యాహ్నం 12-00 గం.లకు తెరువబడును.

ఎస్.చెన్నకేశవరావు,
పంచాయతీ సెక్రటరీ
గ్రామపంచాయతీ, గన్నవరం

ఉయ్యూరులో నవవధువు ఆత్మహత్య

● వేధింపులు భరించలేనని సూసైడ్‌నోట్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు చైతన్య కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఓ నవవధువు ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఉయ్యూరు ఆర్టీసీ బస్టాండ్ వెనుక నివాసం ఉంటున్న వర్రే శ్రీవిద్యను కంకిపాడు మండలం మండలం కుందేరు గ్రామానికి చెందిన అరుణ్ కుమార్‌కి ఇచ్చి నాలుగు నెలల క్రితం వివాహం చేశారు. అంగరంగ వైభవంగా అడిగిన కట్నకానుకలను ఇచ్చి వివాహం జరిపించారు. శ్రీ విద్య స్థానిక చైతన్య జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుండగా, వరుణ్ కుమార్ మండలంలోని కల్వపాముల గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. తొలుత కుందేరులోనే నివాసమున్న నూతన దంపతులు, కుటుంబ కలహాలు ఏర్పడటంతో నూతన దంపతులు ఉయ్యూరులోని బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఇలు తీసుకొని నివాసం ఉంటు న్నారు. మాజీ ప్రేయసిని మరువలేక నిత్యం తాగి వచ్చి శ్రీవిద్యను హింసిం చేవాడని మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆషాడ మాసానికి ఇంటికి వచ్చిన కుమార్తె నాలుగు రోజుల క్రితమే తిరిగి అత్తింటికి వెళ్లిందని, ఈరోజు ఆమె మరణ వార్త వినవలసి వచ్చింది అని తల్లిదండ్రులు కన్నీరు అవుతున్నారు. ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉన్న కుమార్తెను చూసి లబోది బోమన్నారు. ఆమె సూసైడ్ నోట్ ను వాట్సఅప్ ద్వారా అందుకున్న వారు అది చదివి తీవ్రంగా విలపిస్తున్నారు.

మృతురాలు శ్రీవిద్య



చనిపోయే ముందు రాసిన సూసైడ్ నోట్

జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టి, వీపుపై పిడిగుద్దులు గుద్ది హింసిస్తున్నాడని, తల నేలకేసి కొట్టంతో టైల్స్ కూడా పగిలిపోయాయని ఆ లేఖలో పేర్కొంది. ఈ బాధ భరించలేను, ఇంటికి వచ్చి మీకు భారం కాలేనంటూ, నాన్నంటే నాకు చాలా ప్రేమ అని ఆయన జాగ్రత్తగా చూడమ్మా అంటూ... రాసిన ఆమె ఈసారి రాఖీ పండక్కి నేను ఉండలేను తమ్ముడు అంటూ ఆ లేఖలో రాసింది. కాగా సంఘటన సమాచారం అందుకున్న ఉయ్యూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దేశభక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా

● ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: ఆజాదీ కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు హర్ ఘర్ తిరంగా 2025 సందర్భంగా ప్రచార పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా జిల్లా అంతటా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 8 వరకు పాఠశాల, అన్ని విద్యా సంస్థలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు తెలిపారు. ప్రభుత్వ భవనాలను అలంకరించడం విద్యార్థులకు తిరంగా రంగోలి, తిరంగా రాఖి మేకింగ్ వర్క్ షాప్స్, తిరంగా వేవ్స్ అండ్ ట్రెడ్స్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 9 నుండి 12వ తేదీ వరకు తిరంగా మహోత్సవ్ పేరుతో ప్రజా ప్రతినిధులు, విఐపిలు పాల్గొనేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో స్థానిక ఉత్పత్తులతో డ్వాక్రా మహిళలతో తిరంగా కలర్ థీం తో ప్రత్యేక తిరంగా మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హర్ ఘర్ తిరంగా సేల్ఫీ బూత్ లను ఏర్పాటు చేయడం, ఫోటోలను వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరంగా బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డి ఆర్ ఓ ఎం. లక్ష్మీనర సింహం, యువజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎం.సుహాసిని పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె

● రెండు వారాల క్రితమే తండ్రి మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : తల్లి చనిపోవటంతో చిన్న కుమార్తె తలకొరివి పెట్టిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని దేవరకోట గ్రామానికి చెందిన ఆరిగెల ఆదినారాయణ- లక్ష్మీ (59) దంపతులకు నాగలక్ష్మి, ఝూన్సీరాణి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండు వారాల క్రితం ఆరిగెల ఆదినారాయణ గుండెపోటుతో మరణించాడు. వరుసకు కుమారుడైన వ్యక్తితో తలకొరివి పెట్టించారు. అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీ సోమవారం ఉదయం మతి చెందటంతో చిన్న కుమార్తె ఝూన్సీ రాణి హిందూ సాంప్రదాయ ప్రకారం తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమార్తె ఝూన్సీలక్ష్మి

వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించే ఆ కుటుంబంలో రెండు వారాల వ్యవధిలో తల్లిదండ్రులు చనిపోవటంతో కుమార్తెలు విలపిస్తున్న తీరు చూపరులను కలచి వేసింది. కుమారులు లేకపోవటంతో చిన్న కుమార్తె అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించగా, గ్రామసర్పంచ్ మద్దాల వెంకటేశ్వరరావు, గ్రామస్థులు వారిని పరామర్శించి సానుభూతిని తెలియజేశారు.

యువత గంజాయికి దూరంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : యువత గంజాయి కి దూరంగా ఉండాలని, పేకాట, కోడిపందాలు వంటి అ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని గుడివాడ డిఎస్ పి ధీరజ్ వినీల్ అన్నారు. సోమవారం తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ చిట్టిబాబు, ఎస్ఐ అవినాష్ తో కలిసి ప్రజల వద్దకే పోలీసు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి,ప్రజలు తమ అభిప్రాయాలను పోలీసులకు తెలుపుకునేందుకు గ్రీవెన్స్ నిర్వహించారు. ఆయన దష్టికి వచ్చిన కొన్ని కేసులను గ్రీవెన్స్ లో పరిష్కరించారు. ప్రజలు పోలీసులతో సన్నిహితంగా మెలిగి తమ

సమస్యలు తెలుపుకొని పరిష్కారం పొందాలని కోరారు. ముఖ్యమైన ప్రదేశాలలో ఉన్న సీసీ కెమెరాలు పునరుద్ధరణకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. ప్రతివారం ఏదో ఒక ప్రాంతాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ వస్తానని, శాంతిభద్రలు కాపాడే దిశగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు.

ఆర్‌టిసి డిఎం వైఖరికి వ్యతిరేకంగా దీక్షలు

ప్రజాశక్తి - గుడివాడ : ఆర్‌టిసి డిపో మేనేజర్ ఏకపక్ష వైఖరి, కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఆర్‌టిసి ఎంప్లాయీస్, నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్‌టిసి డిపో ఎదురుగా ఎపిపిటిడి జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ఏక పక్ష సాధింపు చర్యలకు రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు కెఎస్ రావు, జెఎల్‌ఎన్‌వికె మూర్తి, కెవి సుబ్బారావు, కెఎ సాయి, ఎన్‌ఎల్ రావులు మాట్లాడుతూ ఆర్‌టిసి డిపో మేనేజర్ ఏకపక్ష వైఖరి, కక్ష సాధింపు చర్యల వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎడిసిలను తగ్గించి పనిభారాన్ని తగ్గించాలన్నారు. అక్రమ ఛార్జిషీట్లు, పనిష్మెంట్లు రద్దు చేయాలన్నారు. పల్లె వెలుగు బస్సులకు మిడిల్, సింగిల్ డోర్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు సిక్ చేసిన కాలానికి వేతనం ఇవ్వాలని, వెహికల్ కండిషన్ మెరుగు పరచాలని, గ్యారేజి కార్మికులకు సరియైన టూల్స్, స్పేర్స్ సప్లై చేయాలని కోరారు. ఈ దీక్షలలో బాలాజీ, సోములు, ఎజెవి కుమార్, జె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్న దృశ్యం

పట్టుదలతో ఉద్యోగం సాధించింది

● కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన నాగమణి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ రెండవ వార్డుకు చెందిన నల్లూరి నాగమణి ఇంటర్ చదువుతున్నప్పుడే 2010లో వివాహం చేయడంతో ఆమె చదువుకోవాలనే ఆశతో పాటు పోలీసు కావాలని కలలు కన్నట్లు తెలిపారు. వివాహం అనంతరం ఒక బాబు పుట్టినప్పటికీ మూడు సంవత్సరాల బాబుని పెంచుతూ కుటుంబ బాధ్యతలు కూడా నెరవేరుస్తూ పుస్తకం పట్టి కష్టపడి చదవడంతో పాటు ఎటువంటి శిక్షణ లేకపోయినా పట్టుదలతో విజయం సాధించి కానిస్టేబుల్‌కు ఎంపికయింది.

ఉద్యోగం సాధించిన నాగమణి

గుడివాడలో ఏసిబి అధికారుల దాడి

● రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ డ్రైనేజీ శాఖ కార్యాలయంపై ఏసిబి అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గుడివాడలోని ఈఈ కార్యాల యంలోని జూనియర్ అసిస్టెంట్ గరికపాటి శ్రీనివాసరావు రూ.30వేలు లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి బి.వి సుబ్బారావు మాట్లాడుతూ గుడివాడలో డ్రైనేజీ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంటు గరికపాటి శ్రీనివాసరావు డ్రైనేజీ బిల్లు విషయంలో కాంట్రాక్టర్ రాజా నుండి రూ.30వేలు డిమాండ్ చేసి నట్లు తెలిపారు. ఒక డ్రైనేజీ వర్కులో కాంట్రాక్టర్ డిపాజిట్ నిధులు విడుదల చేయడంలో డబ్బులు డిమాండ్ చేయడంతో ఎసిబికి ఫిర్యాదు ఫిర్యాదు చేశారన్నారు. సోమవారం శ్రీనివాసరావు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. కెమికల్ టెస్ట్‌లో పాజిటివ్ నిర్ధారణ అయినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎసిబి సిఐలు జివివి సత్యనారయణ, ఎంవిఎస్ నాగరాజు, ఎస్ఐ పూర్ణిమ పాల్గొన్నారు.

భవనం పైనుండి పడి పెయింటర్ మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలోని కృష్ణా కో ఆపరేటివ్ బ్యాంక్ వెనుక బిల్డింగ్ కు పెయిం టింగ్ పనిచేస్తుండగా కార్మికుడు డాబా పైనుంచి కింద పడి చనిపోయాడు. సోమవారం ఈ ఘటన జరిగింది. మృతుడు గూడూరు మండలం కప్పలదొడ్డికి చెందిన వెంకటస్వామిగా గుర్తించారు. బిల్డింగ్ బయట గోడలకు పెయింట్ చేయడానికి మోకు/లావు తాడు ఉపయోగించి దానిపై కూర్చుని పెయింటింగ్ చేస్తుండగా తాడును సరిగా పట్టుకోక పోవడం వలన నేరుగా కింద పడిపోయి మృతిచెందాడు. మచిలీ పట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అపరాల దుకాణంలో చోరీ

ప్రజాశక్తి-పామర్రు : పట్టణంలోని చల్లపల్లి రోడ్ లోగల శ్రీ షణ్ముఖ ట్రేడర్స్ చెందిన దుకాణంలో అపరాలను దొంగలు అప హరించారు. దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే ఆపరాలను దొంగి లించకపోయినట్లు దుకాణ యజమాని ఫిర్యాదు చేశారు. ఉదయం దుకాణానికి వచ్చిన యజమాని తలుపులు పగలగొట్టి ఉండడం లోపల ఉన్నా సరుకుని ఎత్తుకుపోయిన విషయాన్ని గమనించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ట్రైనీ ఎస్ఐ.సత్యకళా, రైటర్ శివయ్య తన సిబ్బందితో వచ్చే దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

పోలీసులకు సన్మానం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ప్రభల ఉత్సవం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా జరిగేందుకు సహకరించిన పోలీస్ అధికారులకు ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ రావు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం గన్నవరం పోలీస్ స్టేషన్ లో సిఐ శివప్ర సాద్, ఎస్సై శ్రీధర్ లను కలిసి సన్మానించారు. ప్రభల ఉత్సవాల్లో గత కొన్నే ళ్ల గా కొట్లాట లు, గొడవలు వంటి సంఘటనలు జరిగాయని, ఈసారి అలాంటివి పునరావతం కాకుండా చూసేందుకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పోలీస్ సేవలను ప్రశంసించారు.

కొండలమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు : పిడుగుపాటుకు గురై మృతిచెందిన మండల పరిధిలోని ఇరాలి గ్రామానికి చెందిన వ్యవ సాయ కార్మికురాలు గంజాల కొండలమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, కోడూరు మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్రావు విజ్ఞప్తి చేశారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆమె ఆకాల మరణానికి తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

ఐసిఐసిఐ నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐసిఐసిఐ బ్యాంక్ కానూరులోని 100 అడుగుల రోడ్డులో కొత్త శాఖను సోమవారం ప్రారంభించినట్లు బ్యాంకు ప్రతినిధి కుమార్ తెలిపారు. సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, ఫిక్సిడ్ డిపాజిట్స్, రికరింగ్ డిపాజిట్స్ గృహ, వ్యక్తిగత, వాహన, వ్యాపార, విద్యారుణాలు, రెమిటెన్సులు, కార్డ్ సర్వీసులతో పాటు సమగ్రమైన అకౌంట్స్, డిపాజిట్స్ సేవలను కూడా ఈ శాఖ అందిస్తుందని తెలిపారు. ఇది సోమవారం నుంచి శుక్రవారం వరకు, నెలలో మొదటి, మూడో, అయిదో శనివారాల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఈ బ్రాంచీలో ట్యాబ్ బ్యాంకింగ్ సదుపాయం కూడా ఉంటుందని, కస్టమర్ల ప్రాంగణంలోనే ట్యాబ్లెట్ డివైజ్ ద్వారా బ్యాంకు ఉద్యోగి దాదాపు 100 సర్వీసులను అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అకౌంట్లు, ఫిక్సిడ్ డిపాజిట్లు తెరవడం సహా, చెక్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోవడం, ఈ-స్టేట్‌మెంట్స్ జనరేషన్, చిరునామా మార్పు మొదలైన సేవలు వీటిలో ఉంటాయని తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంక్‌నకు ఆంధ్రప్రదేశ్‌లో 260 పైగా శాఖలు, 400 పైగా ఏటీఎంలు, క్యాష్ రీసైక్లింగ్ మెషిన్ల (సిఆర్‌ఎం) నెట్‌వర్క్ ఉంది. అన్నారు. శాఖలు, ఎటిఎంలు, కాల్ సెంటర్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ లాంటి మల్టీ చానల్ డెలివరీ నెట్‌వర్ ఐసిఐసిఐ బ్యాంక్ విస్తృత స్థాయిలో కస్టమర్లకు సేవలు అందిస్తోందని తెలిపారు.

అమ్రిత సాయిలో హాక్ ఫోర్జ్ 2025

ప్రజాశక్తి - కంచికచర్ల :

కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం హాక్ ఫోర్జ్ 2025 సైబర్ సెక్యూరిటీ ఈవెంట్‌ను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ మోహన రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎథికల్ హాకింగ్, సైబర్ ఫోరెన్సిక్స్ గురించి సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ సీనియర్ విద్యార్థులు ప్రాక్టికల్ ఓరియెంటెడ్ విధానంలో డెమోన్ నిర్వహించారు. ప్రస్తుత ఆధునిక టెక్నాలజీలో పెనిట్రేషన్ టెస్టింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ విద్యార్థులతో 'క్వాంటమ్ సైబర్ సెక్యూరిటీ క్లబ్'ను కళాశాలలో ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాటు సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందిచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా 12వ మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

సిఐటియు జిల్లా 12వ మహాసభలు జయప్రదం కోరుతూ ఆహ్వాన సంఘం కొండపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా కృష్ణా గుంటూరు జిల్లాల పూర్వ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులుగా డాక్టర్ మామిడి సీతారామారావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.మహేష్, కోశాధికారిగా కె.వాసుదేవన్, ఉపాధ్యక్షులుగా దేవినేని జోనీ కుమారి, వెనిగళ్ళ మురళీ మోహన్, అలేటి విఠల్ రావు, కూనపనేని బుల్లిమ్మ, కుంచం రాజేశ్వరి పెండ్యాల వెంకటేశ్వరరావు, మరో 78 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సమావేశ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. స్కీమ్ వర్కర్లు, ఇతర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న ఆందోళనలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబర్ 14, 15 తేదీల్లో కొండపల్లి పట్టణంలో సిఐటియు జిల్లా 12వ మహాసభల జయప్రదానికి ఆర్థిక, హార్థిక తోడ్పాటు నందించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మెహనరావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.సీతారామారావు, జెవివి జిల్లా అధ్యక్షుడు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్లకు వినతిపత్రాలు

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో విజయవంతం చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆ వినతి పత్రాల్లో ప్రస్తావించారు. డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా విజయవాడ కలెక్టరేట్‌లోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు, మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మీడియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలని, రాష్ట్ర కేంద్రంలో వద్ద జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హోం నిర్మించాలని తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె.కలిమిశ్రీ, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, నగర నాయకులు వి.హెచ్.రాజు, చొప్పా రాఘవేంద్రశేఖర్, వైడి.ఆనంద్, శ్రీనివాస్, త్రిమూర్తులు, మైలవరం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ సల్మాన్, వీసం సురేష్ బాబు, ఉపాధ్యక్షులు పల్లేటి కాంతారావు, సహాయ కార్యదర్శి చింతకాయల రాంబాబు, కార్యవర్గ సభ్యులు ఆవుటి బాబు, మురళీ, మంతెన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు, నాయకులు కె.జాకబ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ నాయకులు

ఎఐ అండ్ ఎంఎల్ అప్లికేషన్లపై సదస్సు

విజయవాడ సిటీ : యువతరం సృజనాత్మకతను వినియోగంలోకి తెచ్చి, అద్భుతమైన స్టార్టప్‌లు ప్రారంభించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ అంశాలు ఉత్తమ మార్గాలని ప్రముఖ టెక్ నిపుణురాలు, ఎస్.ఆర్.ఎం. యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిపిస్మిత పాణిగ్రాహి అన్నారు. కెబిఎన్ కళాశాల పి.జి కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యాన సోమవారం 'ఏఐ అండ్ ఎంఎల్ అప్లికేషన్స్' అనే అంశంపై ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లిపిస్మిత మాట్లాడుతూ ఏఐ అండ్ ఎంఎల్ అప్లికేషన్స్ వినియోగం ద్వారా వాస్తవ సమస్యలకు డేటా ఆధారిత పరిష్కారాలు కనుగొనగల సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఆటోమేషన్, ఎడ్యుటెక్, హెల్త్‌కేర్, ఫిన్‌టెక్ వంటి రంగాల్లో కొత్త ప్రాజెక్టులు చేయటం సులభంగా సాధ్యమవుతుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రీసెర్చ్ అవకాశాలు పొందటం సాధ్యమవుతుందన్నారు. ఐటీ, డేటా సైన్స్, రోబోటిక్స్, ఆటోమేషన్, హెల్త్‌కేర్ వంటి విభాగాల్లో అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ నూతన యాప్‌లు, రోబోట్స్, చాట్ బోట్స్, ఆటోమేటెడ్ సిస్టమ్స్ రూపకల్పనలో కృత్రిమ మేథ అనువర్తనాలు అత్యధికంగా ఉంటాయన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, పి.జి డెరెక్టర్ డాక్టర్ వెంకటేశ్, విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నా

నందిగామలో షాపు యజమానితో మాట్లాడుతున్న డివి.కృష్ణ

ప్రజాశక్తి - నందిగామ : ఆగస్టు 5న విద్యుత్ సబ్ స్టేషన్‌ల వద్ద స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని జరిగే ధర్నా జయప్రదం చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ సర్దబాటు చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లను తొలిగించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి నందిగామ రైతు పేటలో వ్యాపార దుకాణాలకు బిగించిన స్మార్ట్ మీటర్లను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడారు. ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయుకులు నందిగామ పట్టణ కార్యదర్శి గోపాల్ మండల కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరావు, గోపి నాయక్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** స్మార్ట్ మీటర్లను తొలిగించాలని రాఘవపురం, కమ్మవారిపాలెం, పల్లగిరి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె. గోపాల్, నాయకులు రాఘవపురం శాఖ కార్యదర్శి వి. రఘు, కె. విఠలరావు,స్వామి, రామారావు, కమ్మవారిపాలెం శాఖ కార్యదర్శి కె. సురేష్, అబ్రహం పాల్గొన్నారు. **విస్సన్నపేట :** 5న స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం విస్సన్నపేట కొత్తపేట శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ సంతకాల సేకరణ చేస్తూ ప్రజల భాగస్వామి కావాలని సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శి వినుకొండ శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు ధనలక్ష్మి, రాము, శీను తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** పేదల ఇళ్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రూ అప్ ఛార్జీలు, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎ.కొండూరు మండలం చీమలపాడు మెయిన్ సెంటర్‌లో సిపిఎం నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, గ్రామ పార్టీ శాఖా కార్యదర్శి ఎస్. ఆనందరావు, జరపాల చంటి, బొబ్బలపాటి నాగరాజు, రవి, కిషోర్, వెంకటేష్, సునీల్, పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** స్మార్ట్ మీటర్లు తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో తిరువూరు జంట సినిమా థియేటర్ సెంటర్‌లో సోమవారం నిర్వహించిన గ్రూప్ మీటింగ్‌లో నాయకులు డిమాండ్ చేశారు. ఇళ్లకు అదాని కంపెనీ సిబ్బంది వచ్చి మీటర్లు బిగిస్తుంటే వద్దని చెప్పి అడ్డుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, పల్లెపాటి శ్రీనివాసరావు, మాలపాటి ఉదయ్ భవన నిర్మాణ రంగ కార్మికులకు పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు ఎస్వీ.భద్రం, బి.వెంకటేశ్వరావు, ఆకుల రవి, ఎం.చింతయ్య, పంతంగి శ్రీనివాసరావు, ఇశ్రాయేలు, కాంగ్రెస్ నాయకులు జీవన్ బాబు, జీడిమళ్ళ బాలు, గంధం శ్రీనివాస రావు, నరసింహారావు, సిపిఐ నాయకులు సుభాని పాల్గొ న్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్య బాబు

ప్రజాశక్తి-విజయవాడ

వన్‌టౌన్ 50డివిజన్ మహంతిపురం పరిసర ప్రాంత జనాభా అవసరాలకనుగుణంగా మంచినీటి సరఫరా లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈసమస్యను పరిష్కరించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. పిజిఆర్‌ఎస్‌లో కమిషనర్‌కు సత్యబాబు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన డివిజన్‌లో నీరు కాలుష్యం, బురదతో కూడిన నీరు సప్లై అవుతున్నదని, దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని అన్నారు. సప్లై చేస్తున్న నీటిని వెంటనే పరీక్షలు నిర్వహించాలని కోరారు. అలాగే డివిజన్‌కు మంజూరైన నూకాలమ్మ గుడి వద్ద రిటైనింగ్ వాల్స్ నిర్మాణము, జండా చెట్టు వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణము ,కొన్ని ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ రిపేర్లు, డివిజన్లో వివిధ ప్రాంతాలలో సైడ్ కాలువలు, మెట్లు, ల్యాండింగ్స్ రిపేర్లు వెంటనే పూర్తి చేయుటకు తమ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ వెంటనే డివిజన్‌లో పనులుప్రారంభించేటట్లు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చినట్లు సత్యబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యాచకురాలు మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళు జాతీయ రహదారి 65 పై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో జూపూడి గ్రామంలో గల మాధవ కూల్ డ్రింక్స్ ఎదురుగా రోడ్డుపై యాచకుం ాలి (35 నుండి 45 సంవత్సరాలు)ని గుర్తు తెలియని వాహనం అతివేగ ముగా, అజాగ్రతగా నడిపి యాచక రాలిని గుద్ది మీదగా తొక్కించుకొని వెళ్ళడం వల్ల యాచకురాలు అక్కడికక్కడే చనిపోయి నట్లు కిలేశపురం జూపూడి గ్రామాల మధ్య యాచన చేసుకుంటూ తిరుగుతున్నట్లు గ్రామ స్తులు తెలిపారు. మతిస్థిమితం లేని వారు, అనా థలు రోడ్లపై తిరుగుతూ ప్రమా దాలకు గురవుతున్నారని, అటువంటి వారి ని గుర్తించి విజయవాడలో గల రాణి గారి తోట ఆశ్రమా నికి పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి బాపట్ల జిల్లా మార్టూరు పట్టణానికి చెందిన అద్దేటి అనిల్ కుమార్ మాధవి దంపతులు 40,500 రూపాయలు విరాళంగా అందజేశారు ఈ మేరకు నగదును ఇన్స్పెక్టర్ బత్తుల కష్ణమోహన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రాలతో ప్రసాదాలతో సత్కరించారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : తుమ్మలపాలెం బస్ స్టాప్ దగ్గరికి వచ్చేసరికి నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా పారిపోతుండగా ఎస్ఐ తమ సిబ్బందితో పాటు పట్టుకొని వారిని విచారించగా బుద్ధ రేవంత్ కుమార్, ధర్మవరపు రాహుల్ అలియాస్ మ్యాథ్యూస్, సాతులూరి వసంత సాయికుమార్, చింత కళ్యాణ్ అనువారు వద్దనుండి 1,200 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకునట్లు ఎస్సై తెలిపారు. వారిని విచారించగా ఒరిస్సాం బార్డర్ దగ్గర నుంచి గుర్తుతెలియని వ్యక్తి దగ్గర నుంచి గంజాయి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్ తయారీ, ప్రింటింగ్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సోమవారం సత్య సాయి సేవా సమితి కమిటీ సభ్యులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కమిటీ కన్వీనర్ వాసుదేవరావు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మహిళలు సత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు.. పడని వరినాట్లు..

ప్రజాశక్తి-గన్నవరం : గత కొన్ని రోజులుగా వేసవిని తలపించేలా ఎండలు కాస్తున్నాయి. 35-36 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో వైపు వర్షాభావంతో ఖరీఫ్ సేద్యంలో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయి. జూలై రెండో వారంలోనే పంట కాలువలకు నీరు ఇచ్చినా నేటికీ వరినాట్లు నూరు శాతం పూర్తి కాలేదు. గన్నవరం మండలంలో 17 వేల ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జూన్లో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదైంది. జులై నెలకొచ్చే సరి సగటులో 36.6 శాతం లోటు ఏర్పడింది. దీంతో సాగు ముందుకెళ్లని పరిస్థితి. ప్రధానంగా బుద్ధవరం, కేసరపల్లి, సావర గూడెం, అల్లాపురం, ముస్తాబాద్, సూరంపల్లి సాధారణం కంటే తక్కువ కురిసింది. గన్నవరం, బూతిమిల్లిపాడు, జక్కుల నెక్కలంలో సాధారణ వర్షపాతం నమోదైంది. జులై నెలలో వర్షం కురిసిన రోజులు తక్కువే. దీంతో మండలంలో సగటున తొమ్మిది వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగయింది. ఇంకా ఎనిమిది వేల ఎకరాల్లో వరి సాగు అవాల్సి ఉంది. ఎండల పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే వరి సాగవ్వడం కష్టమేనని రైతులు చెప్తున్నారు. పైగా నీటి కొరత కూడా ఉండటంతో రైతులు సాగు చేసేందుకు వెనకాడుతున్నారు. ప్రస్తుతం ఏలూరు కాలవ కింద నీరు అందుబాటులో ఉన్న చివరి వరకు కాలువలు పారే పరిస్థితి లేదు. ఫలితంగా రైతులు వరి సాగును నిదానంగా చేస్తున్నారు. కొంతమంది ఇంజన్లు పెట్టి సాగు చేసే పరిస్థితి ఉంది. మెట్ట గ్రామాల్లో చెరువుల్లో కొద్దిగా నీరు చేరింది. ఆ నీటిని పెట్టి నాట్లు వేస్తున్నారు. అయితే వర్షాలు పడితేనే పూర్తిస్థాయిలో సాగు జరుగుతుందని కౌలుదార్లు అంటున్నారు. దీనికి తోడు యూరియా కాంప్లెక్స్ ఎరువుల కొరత ఉండటంతో రైతులు మరింత ఇబ్బంది పడుతున్నారు. ఈ ఏడాది రైతుల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్లుగా ఉందని మదనపడుతున్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న రంగనాథ్

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా రంగనాథ్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కృష్ణా జిల్లా శాఖ కార్యదర్శిగా కె రంగనాథ్ ఎన్నికైనట్లు యుటిఎఫ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి.కనకరావులు తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా శాఖ కార్యాలయంలో జరిగిన మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో రంగనాథ్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కె ఏ ఉమామహేశ్వర రావు నూతన కార్యదర్శితో ప్రమాణ స్వీకారం చేయించారు.

నులిపురుగుల నివారణ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 12 వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు వేసేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖరరావు సూచించారు. సోమవారం కలక్టరేట్ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం డిటిసిఓ డా.వెంకట్రావు మాట్లాడుతూ బాలబాలికల జీర్ణ వ్యవస్థలో చేరిన నులి పురుగుల వలన రక్త హీనత ఏర్పడుతుందని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కృష్ణాజిల్లా అదనపు ఎస్పీ సత్యనారాయణ,కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి,మెప్మా పిడి పి.సాయిబాబు, ఆర్డిఓ కే. స్వాతి పాల్గొన్నారు.

'సెయింట్ జాన్స్'లో క్రీడా ప్రాంగణాలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : సాంప్రదాయకమైన ఆటల కంటే, ఆధునిక ప్రపంచగుర్తింపుగల పోటీ ఆటలలో ప్రావీణ్యం సంపాదిస్తే, పేరు, ప్రతిష్ఠలు లభించే అవకాశాలున్నాయని మౌంట్ ఫోర్ట్ ప్రావిన్సియల్ సుపీయర్ రెవ. బ్రదర్. షైన్ అలెక్స్ వెల్లడించారు. స్థానిక వి.యస్. సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ మూడు కోర్టులు, స్కేటింగ్ గ్రౌండ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కృష్ణా జిల్లా క్రీడా అభివద్ధి అధికారిని కె ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించబడిన స్కేటింగ్, బాస్కెట్‌బాల్ క్రీడా మైదానాల నిర్మించడం ఎంతో సంతోషదాయకమని వెల్లడించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్, గౌరవ అతిథులుగా కష్ణా జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బోస్ కార్యదర్శి డి సత్యనారాయణ , పాఠశాల డైరెక్టర్ రెవ. బ్రదర్ బాలశౌరి , రెవ. బ్రదర్ జిమ్మికురియోకోస్, రెవ.బ్రదర్. భల్లా



వినతిపత్రం అందిస్తున్న కైలే అనిల్‌కుమార్

రైతులకు యూరియా అందించాలని వినతి

ప్రజాశక్తి-మొవ్వ : యూరియా కొరతను నివారించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం దీనిపై తహసిల్దార్ కే మస్తాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా ఎక్కువగా అవసరం ఉందని, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా లేకపోవటం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో గత మూడు వారాలుగా కొనసాగుతున్న వరినాట్లు 90 శాతానికి పైగా పూర్తి అయ్యాయని, ఈ దశలో యూరియా, డీ.ఏ.పీ, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు ఎంతో అవసరమని, ఈఎరువులను పిఎసిఎస్ ద్వారా ఎంఆర్పి ధరలకు అందించే విధంగా సొసైటీ ప్రభుత్వం స్పందించాలని కోరారు. అయితే పీఏసీఎస్ ల వద్ద రైతులు గంటల తరబడి నిలబడిన రెండు బస్తాల యూరియా ఇవ్వక పోవటం ఆవేదన కలిగిస్తోందన్నారు. రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకుని బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తాను ఎక్కువ ధరలు పెట్టి అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, నాయకులు కొండేటి చందు, మందా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పామర్రు సర్కిల్ సిడిపిఒగా రాజ్యం

ప్రజాశక్తి-పామర్రు : ఐసిడిఎస్ పామర్రు సర్కిల్ సిడిపిఓగా చౌదరి సన్యాసమ్మ రాజ్యం నూతనంగా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. విజయనగరం జిల్లా రాజ్యం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన ఈమె పదోన్నతి పై పామరుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికరు.

11న ఐటిఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ కేబిఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా ఈనెల 11వ తేదీన ఉదయం 9 గంటల కు జరగనున్నట్లు ప్రిన్సిపల్/ కన్వీనర్ ఓ.మంజులాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను అప్రెంటిస్‌గా చేర్చుకోవడం జరుగుతుందని, ఐటిఐ పాస్ అయ్యి అప్రెంటిస్ పూర్తికాని అభ్యర్థులు అన్ని ట్రేడులవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని ప్రకటనలో కోరారు. అభ్యర్థులు క్రింది లింక్ ద్వారా హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.అప్రెంటిస్‌షిప్‌ఇండియా.జివోవి.ఇన్/మేళా- రిజిస్ట్రేషన్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే సందేహాలను నివత్తి కోసం 08674-295953 నెంబరును సంప్రదించాలని కోరారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం నూతన కమిటీ సోమవారం ఎన్నికయింది. చైర్మన్ గా మడుపల్లి బాలకష్ణ, కో చైర్మన్ గా కొల్లి జగదీశ్వరరావు, కన్వీనర్ గా కర్రా వర ప్రసాద్, అధ్యక్షులుగా వీసం ప్రసాదరావు, కార్యదర్శిగా వి. వెంకట కృష్ణమోహన్, కోశాధికారిగా పొట్లూరి రామకష్ణ, మరో 21 మందితో కమిటీ ఏర్పడింది. ఈ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేస్తోందనీ, అందుకు లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతుందని చైర్మన్ బాలకష్ణ తెలిపారు. సంఘ సభ్యుల నుంచి దాతల నుంచి విరివిగా విరాళాలు సేకరించి వచ్చిన మొత్తం సామాజిక సేవా కార్యక్రమాలకు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. నిరుపేద పిల్లలకు చదువుకోడానికి, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యం చేయించుకోవడానికి, వికలాంగులకు ఆర్థిక సహకారం ఇస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మహా ప్రస్థానం వాహనం, ఫ్రీజర్ బాక్స్ తక్కువ ఖర్చుతో ప్రజల ఉపయోగార్థం అందుబాటులో ఉంచామన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో డిప్యూటీ స్పీకర్

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, వేద పండితులు, అర్చక స్వాములు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రఘు రామ కృష్ణంరాజు నాగపుట్టలో పాలు పోసి మొక్కు చెల్లించు కున్నారు. అనంతరం పట్టు వస్త్రాలతోపాటు చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.

గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం : మండల పరిధిలోని మేళ్లమర్తి లంక గ్రామంలో యార్లగడ్డ వారి ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంక బాబు) దంపతులు అలాగే యార్లగడ్డ అరవింద్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

'మీకోసం' అర్జీలు పరిష్కరించాలి : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ప్రజలు అందజేసే మీకోసం అర్జీలను సానుకూలంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు.సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో మీకోసం డి ఆర్ ఓ, అదనపు ఎస్పి సత్యనారాయణ, మెప్మా పిడి సాయిబాబు, , కే ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి లతో కలసి మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ అధికారులతో సమీక్షిస్తూ మీకోసం అర్జీల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వాటిని శ్రద్ధగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మొత్తం 152 అర్జీలు అందినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో డ్వామా, డిఆర్డిఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, డిపిఓ జే అరుణ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. రమణ రావు, ఆర్డబ్ల్యూఎస్, రహదారులు భవనాల ఈ ఈలు నటరాజు, లోకేష్ పాల్గొన్నారు.

సమస్య ఏదైనా నిర్భయంగా పిర్యాదు చేయండి : ఎస్పి

జిల్లాలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఏ సమస్య నైనా నేరుగా నిర్భయంగా పిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ.ఆర్ గంగాధరరావు సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యంగా మీ కోసం నిర్వహిస్తున్నామని ప్రజలు తమకు ఎటువంటి సమస్యలున్నా నిర్భయంగా తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సమస్య ఏదైనా చట్ట పరిధిలో విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేకురేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 30 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

7న విద్యుత్ కార్మికుల 'చలో విజయవాడ'

ప్రజాశక్తి-పామర్రు : విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 7న విజయవాడలో జరగనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానికసబ్ స్టేషన్ లలో ట్రాన్స్కో ,జెన్కో డిస్కములలో షిఫ్ట్ ఆపరేటర్లుగా, వాచ్మెన్, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, స్టోర్ హమాలీస్,మీటర్ రీడర్లు, గ్యాంగ్ మెన్లగా రకరకాల బాధ్యతలు నిర్వహిస్తున్న కార్మికుల పరిష్కారానికి రెండేళ్లుగా పోరాడుతున్నామని కానీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వీరి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 7న 10 గంటలకు విజయవాడలో విద్యుత్ సౌధ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పామర్రు డివిజన్ కార్యదర్శి ఓ. గంగాధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి నులిపురుగు నివారణ మాత్ర ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా ప్రతి చిన్నారికి అల్బెండజోల్ నులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఈనెల 12న నిర్వహించనున్న నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డివార్మింగ్ డే) కార్యక్రమం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతున్న నులిపురుగులను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ తదితర శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న చిన్నారులకు ఇతర మందులు వినియోగిస్తున్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రను ఇవ్వకూడదన్నారు. మాత్ర వేసే కేంద్రాల్లో తాగునీటిని తప్పని సరిగా అందుబాటులో ఉంచాలన్నారు. మాత్రను చేతితో తాకరాదని కేవలం చెంచాతోనే మాత్రమే పిల్లలకు అందించాలన్నారు. నులిపురుగు వల్ల కలిగే దుష్ఫలితాలను తల్లితండ్రులకు వివరించి మాత్రలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇల్మిక్కియ డిఆర్వో ఎమ్.లక్ష్మీనరసింహం డియం హెచ్చ డా. యం సుహాసిని, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్కె రుక్సానా గ్రామవార్డు సచివాలయాల జిల్లా అధికారి జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణారావు

అర్హత కలిగిన వారికే డైరెక్టర్ పదవి ఇవ్వాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పశు సంవర్ధక శాఖలో డైరెక్టర్ పదవి అర్హత గల అధికారులకు మాత్రమే ఇవ్వాలని గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్.కృష్ణారావు అన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. రిటైర్డ్ ఆయన వారిని డైరెక్టర్‌గా తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అది సరైనది కాదన్నారు. అన్ని అర్హతలున్న అధికారులు ఉన్నారని వారిని తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎల్. గణేశ్వర రావు, కోశాధికారి డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - వత్సవాయి : స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్కా బాబూరావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో ఆయన ఆధ్వర్యంలో పాఠశాల నుండి బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది సంవత్సరాలుగా పని చేసి పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయినులు లీల, నాగజ్యోతి, కుసుమలత, స్వాతి సేవలను ప్రశంసించారు. పాఠశాలకు ఇటీవల బదిలీలపై వచ్చిన వేగినేటి రమణ, ముక్కా సత్యనారాయణ, స్వాతి శిల్పల విద్యాపరమైన సేవలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల భౌతిక వనరుల అభివృద్ధికి గ్రామ దాతలు, పెద్దలతోపాటు శాసనసభ్యులు కూడా కట్టుబడి ఉన్నారని బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి రమణ, ముక్కా సత్యనారాయణ, బండి రాఘవ, నల్లూరి పద్మ, ఉష, విద్యార్థులు పాల్గొన్నారు.

షిల్బు కార్మికులకు పనులు కల్పించాలి

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థలు అత్యవసర పరిస్థితుల్లో పనిచేస్తున్న సిల్ట్ కార్మికులకు ఉపాధి కల్పించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. సిల్ట్ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్‌కు సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ షిల్బు కార్మికులకు పనులు కల్పించాలని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ అత్యవసర పరిస్థితులు దసరా ఉత్సవాలు, భవాని దీక్షల విరమణ, వేసవికాలం సిల్ట్ తొలగించటం, వరదలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసర సేవల్లో పాల్గొని శానిటేషన్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి షిల్బు కార్మికులకు నగరపాలక సంస్థలో శానిటేషన్ కాంట్రాక్ట్ పనులు కానీ, పార్కు సెక్షన్లో కాంట్రాక్ట్ పనులు కల్పించి ఉపాధి చూపించాలని కోరారు. నగరపాలక సంస్థలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో ఉపాధి కల్పించకపోవడంతో ఆ కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టు, ఉద్యానవన, దసరా ఉత్సవాల శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికుల పనుల్లో వీరికి ఉపాధి చూపి ఆ కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

జలహారతి కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, నందిగామ : 16వ బ్రాంచ్ దేవినేని వెంకటరమణ కెనాల్ మండలంలోని గౌరవరం రెగ్యులేటర్ వద్ద సోమవారం జలహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట, నందిగామ, ఎంఎల్ఎలు తాతయ్య, సౌమ్య, జలహారతి సమర్పించారు. నాగరిక సమాజం సంక్షేమం కోసం జలాన్ని పవిత్రంగా భావించి, భవిష్యత్ తరాలకు సంరక్షించుకోవడం అందరి బాధ్యతని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెనాల్ చైర్మన్లు, రైతు సంఘం నాయకులు, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ సమస్యను పరిష్కరించండి

కలెక్టర్ లక్ష్మీశకు సాధన సమితి జెఏసి నేతల వినతి

విజయవాడ : ప్రెస్‌క్లబ్ సమస్యను పరిష్కరించి జర్నలిస్టులందరికీ మేలు జరిగేలా చూస్తానని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ భరోసా ఇచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్ సాధన జేఏసీ ఆధ్వర్యంలో 'సేవ్ ప్రెస్‌క్లబ్' పేరుతో నిరసన తెలిపారు. ముందుగా నగరంలోని స్వరాజ్య మైదానం లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ర్యాలీగా మ్యూజి యం రోడ్డులోని కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లారు. అక్కడ జరుగుతున్న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రం అందించారు. ఈ సమస్యపై సబ్ కలెక్టర్ ఇచ్చిన నివేదికపై

ఇప్పటి వరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని కలెక్టర్‌కు వివరించారు. నగరంలో సుమారు 1500పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500 వరకు వివిధ కేడర్లలో ఉన్న జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ప్రెస్‌క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే ప్రెస్‌క్లబ్ సభ్యులుగా చూపి కమిటీని ప్రకటించుకున్నారన్నారు. ఆ 122 మందిలో కూడా వర్కింగ్ జర్నలిస్టులు అతి తక్కువగా ఉన్నారని తెలిపారు. గుంటూరు, కర్నూలు వారిని కూడా విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సభ్యులుగా చూపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, మహాటివి గాంధీ, కె.ప్రసాద్ బాబు, చందన మధు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం : ఎంఎల్ఏ

ప్రజాశక్తి - మైలవరం : రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండాలని, రైతులకు అండగా కూటమి ప్రభుత్వ నిలుస్తుందని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని మురుసుమల్లి పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. చైర్మన్‌గా కిలారు సత్యనారాయణ, సభ్యులుగా నీలపాల వెంకటేశ్వరరావు, శ్యామ్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ సభ్యులు రైతులకు సేవలందించాలని ఏ సమస్య వచ్చినా అండగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా కృషి చేయాలన్నారు. సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వ పథకాలు, సొసైటీ ద్వారా రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

జిఓ కాపీలు దహనం

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను కాలరా సేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం తిరువూరు బోసు బొమ్మ సెంటర్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జిఓ కాపీలను దగ్ధం చేశారు. అనంతరం.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పాఠశా లలో రాజకీయ ప్రమేయాన్ని నివారిస్తూ కేవలం తల్లితండ్రులను, ఎస్ ఎంసి లను మాత్రమే ప్రవే శం ఉంటుందని ప్రభుత్వం జీఓను తీసుకు రావడం విద్యార్థుల ప్రజాస్వామ్యంను కూని చేసే విధంగా ఉందని విమర్శించారు. తల్లికి వందనం, మౌలిక సదుపా యాలు, కాళీ ఉపాధ్యాయ పోస్టులు లాంటి సమస్యలు ఎన్నో ఉన్నా వాటిని పరిష్కరించ కుండా, ఇలాంటి జిఓలు ద్వారా విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకుంటే చూస్తు

ఊరుకోమని, అన్ని ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ మండల అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి మోహన్ కృష్ణ, సీఐటీయు నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం గ్రామ రైతు సేవా కేంద్రంలో డిఆర్‌సిఎడిపి మునిషా ఆధ్వర్యంలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పి మునిషా మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు తగ్గించి వేప సంబంధిత మందులను పైరు తొలిదశలో పిచికారీ చేయడం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడితో వ్యవసాయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము సాగుచేసిన పంటలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ క్రాప్ ఇన్సూరెన్స్ బీమాను చేయించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎ పవన్ కుమార్ మాస్టర్ ట్రైనర్ సి హెచ్ రాణి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ పెద్దలు అశోక్ రెడ్డి విహెచ్ ఎ భూపతి రైతులు పాల్గొన్నారు.

వికలాంగులకు బ్యాటరీ సైకిళ్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గం వికలాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఎం ఆధ్వర్యంలో మచిలీపట్నం భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ వారి సిఎస్ఆర్ నిధులతో స్వయంశక్తి విభిన్న ప్రతిభావంతుల నిర్వహణలో జగ్గయ్యపేట శాసన సభ్యులు రాం తాతయ్య చేతులమీదుగా 25 ఎలక్ట్రికల్ బ్యాటరీ సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఈ బండ్లు ఇచ్చి సహాయం చేసినందుకు భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పి4 కార్యక్రమంలో వికలాంగులను భాగస్వాములను చేసి ఇళ్లు, ఇళ్లస్థలాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. జగ్గయ్యపేటలో తహశీల్దార్‌తో మాట్లాడి వికలాంగుల కార్యాలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు గోపాలరావు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీల ఆదాయం రూ.3.34 కోట్లు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం జరిగింది. మల్లికార్జున మహ మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వికె శీనా నాయక్ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గడచిన 19 రోజులలో యాత్రికులు హుండీలలో రూ.3,34,70,370 నగదును, 265 గ్రాముల బంగారం, 7 కేజీల 110 గ్రాముల వెండిని దేవస్థానానికి సమర్పించుకున్నారు. అమ్మవారి అన్నదాన ప్రసాదం పథకానికి తిరుపతికి చెందిన సిఎంఆర్ ఇన్ఫ్రా టెక్ మేనేజింగ్ డైరెక్టర్ సి.నాగేశ్వరరావు రూ.5లక్షల విరాళాన్ని అందజేశారు. హైదరాబాదు నగరానికి చెందిన బి.నారాయణస్వామి నాయుడు లక్ష్మీ పున్నమ్మ దంపతులు రూ.1,50,000 విరాళాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి చేతికి అందజేశారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నేడు ధర్నాలు

● జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకుల పిలుపు

బందరులో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించరాదని సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే కొన్ని ఇళ్లకు పెట్టిన స్మార్ట్ మెంటల్ తొలగించాలని, ట్రూ అఫ్ చార్జీలు సర్దుబాటు చార్జీలు పేరిట ప్రజలపై వేసే భారాలను ఆపాలని విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ సోమవారం 37వ డివిజన్ సచివాలయంలో వినతి పత్రం సమర్పించారు. శాఖా కార్యదర్శి పెండేటి రాజు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ , ఐద్వా నాయకురాలు కొడాలి సుజాత, బూర భవాని, చిరువోలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-గన్నవరం :** విద్యుత్ చార్జీలు నిలువు దోపిడీ కూటమి ప్రభుత్వం వెంటనే ఆపాలని ప్రజా వేదిక నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, యం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరం మండలం బిబి గూడెం గ్రామంలో ప్రజా వేదిక ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదాని స్మార్ట్ మేటర్ పెట్టి విద్యుత్తును ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. మోహన్ రావు, చాగంటి పార్టీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ మంగళవారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వామపక్ష నాయకులు ఆర్‌సిపి రెడ్డి, గూడపాటి ప్రకాష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్షాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకా సురేంద్ర, పి రజనీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద మంగళవారం జరిగే ధర్నా,నిరసన కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పిలుపునిచ్చారు. తాడిగడప మున్సిపాలిటీ యనమలకు దురులో, కంకిపాడు మండలం ఉప్పలూరు గ్రామంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరించారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు షేక్ కాసిం, బాబు,టి నరేష్ ,సిహెచ్ వి రెడ్డయ్య, ఎం చంటిబాబు వీ రమేష్ పాల్గొన్నారు.

కంకిపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

రైతులకు విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట దుర్గ ప్రసాద్ నాని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం మచిలీపట్నం మండలంలోని గోకవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 750 క్వింటాళ్ల నాణ్యమైన వసిష్ట వేరుశనగ విత్తనాలను 12 గ్రామాల రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కొక్క రైతుకు 60 కిలోల చొప్పున విత్తనాలు ఇవ్వగా, మొత్తం 2500 బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట దుర్గ ప్రసాద్ నాని మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసిన విత్తనాలను ఉచితంగాను, సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు మనోహర్, వ్యవసాయ సంచాలకురాలు రామదేవి , వ్యవసాయ అధికారులు రామ్‌కుమార్, గొర్రెపాటి గోపిచంద్ , మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

● కృష్ణాజిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయా లన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ కార్యక్రమం రోజున వారికి అందించే ప్రశంస పత్రాల విషయంలో గందరగోళాన్ని నిరోధించేందుకు ముందుగానే వారు సిద్ధంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు.

పిన్నమనేనిలో 'ఆరోగ్య అవగాహన ప్రదర్శన' ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : మనిషికి జీవితాన్ని ఇచ్చే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, అందుకే మన సమాజంలో వైద్యులను దైవం భావిస్తారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయ పడ్డారు. మండల పరిధిలోని చిన్నఆవుటపల్లి గ్రామంలో గల పిన్నమనేని సిద్దార్థ వైద్య కళాశాల ఆవరణలో వారం రోజులపాటు జరిగే ఆరోగ్య అవగాహన ప్రదర్శనను సోమవారం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యులు కేవలం డబ్బు సంపాదన కోసమే కాకుండా మానసిక తృప్తి కోసం పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యులకు అను నిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదుర్కొని రోగుల ఆరోగ్య పరిరక్షణకు కషి చేయాలని కోరారు. ఇక్కడ చదువుకుంటున్న వైద్య విద్యార్థులు ప్రపంచంలో మేటి రాజధానిగా నిలవబోతున్న అమరావతి ప్రాంతంలో వైద్యశాలలు ఏర్పాటు చేసి అమరావతిని మెడికల్ హబ్‌గా చేసే ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య, అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మేజర్ భీమేశ్వరరావు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కోశాధికారి సూర్రెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో అనిల్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు పాల్గొన్నారు.

ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

కానుమోలులో రీసర్వే సదస్సు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : (గన్నవరం) : బాపులపాడు మండలం కానుమోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రీ సర్వే సదస్సు నిర్వహించారు. ఇటీవల సర్వే సిబ్బంది గ్రామంలో రీ సర్వే నిర్వహించి భూముల రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టారు. సోమవారం నిర్వహించిన సదస్సులు సర్వే వివరాలను రైతులకు అందజేశారు. మండల సర్వే డీటీ రాజేంద్ర ఆధ్వర్యంలో 14 మంది గ్రామ సర్వేయర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇటీవల నిర్వహించిన రీ సర్వేలో వచ్చిన భూముల వివరాలను రైతులకు అందించారు. రీసర్వే సందర్భంగా పలువురు రైతులకు చెందిన భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు రావడంతో రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి రికార్డుల్లో పొరపాట్లు ఉంటే వాటిని సరి చేస్తామని ఈ సందర్భంగా డిటి రాజేంద్ర తెలిపారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఆందోళన

● ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగుల సమస్యల పరిష్కారమయ్యే వరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిరంతరం పోరాట పటిమతో రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. రాము, తోట వరప్రసాద్ స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులే లక్ష్యంగా ఉద్యోగులకు బకాయి ఉన్న 30 వేల కోట్ల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. ఆర్.సూర్యనారాయణ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం జిల్లా కమిటీ ఆద్వర్యంలో రండి.. టి తాగుతూ మాట్లాడుకుందాం" అనే కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సంఘ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అసోసియేట్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరావు, ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్ రాంబాబు, వైస్ ప్రెసిడెంట్‌లు, ఎస్ వి వి రామారావు, ఎం డి సలీం, కోశాధికారి పవన్ కుమార్, ఎస్ఏఎస్ హుస్సేన్,, కే లోకేష్, కే కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు వి సత్యనారాయణ, ఎం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు వితరణతో స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న పాల్గొన్నారు.

పులిగడ్డలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి వారికి అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్ర సుధాకర్ పర్చూరి దుర్గాప్రసాద్, ఘంటసాల రాజమోహన్రావు, అడపా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, మండలి రామ్మోహన్రావు, చెన్ను బాబురావు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న నాయకులు

నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలని అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : అంగన్వాడీ కార్యకర్తలకు నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం మచిలీపట్నం ప్రాజెక్టు కమిటీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్ వాడి వర్కర్స్ జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి అంగత రమాదేవి, మచిలీపట్నం ప్రాజెక్ట్ అధ్యక్షరాలు కే లక్ష్మి, కార్యదర్శి సిహెచ్ నాంచారమ్మ, సెక్టార్ లీడర్లు సుజాత, శ్రీలక్ష్మి, సౌజన్య, విజయశ్రీ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. అధికారులు ఫోన్లు తీసుకొని కారణంగా కృష్ణాజిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి ఆన్లైన్ వర్క్ చేయమని, అంగన్వాడీలకు సంబంధించిన కార్యకలాపాలన్ని ఆఫ్లైన్లో చేస్తామని యూనియన్ నాయకులు ప్రకటించారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వలో సోమవారం సాయంత్రం అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఓ ఎస్ ప్రసన్న విశ్వనాథ్ దష్టికి తీసుకెళ్లారు. అంగ న్వాడి సిఐటియు నాయ కులు డి రాజారత్నం, విజయలక్ష్మి, గంగా భవాని, శివకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కంకిపాడు సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు ట్ నరేష్, కంకిపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వై నళిని కుమారి, ఎమ్ రేవతి, వై లక్ష్మీ ప్రసన్న,విజయలక్ష్మి, హసీనబీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** స్థానిక నాలుగురోడ్ల సెంటర్లో అంగన్వాడి సిబ్బంది సోమవారం నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓ.గంగాధర్ ప్రసాద్, కొడాలి ఉమారాణి,బి. పద్మజారాణి, కె. చిన్నారి, ఏం.అరుణ, నిర్మల జ్యోతి, ఎం.సువర్ణలత, పెదపారుపూడి, పమిడిముక్కల, తోట్ల వల్లూరు మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ సిడిపిఓ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, కార్యదర్శి ఏ నాగమణి, కోశాధికారి గాదె సుశీల, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరిముల్లా ,అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

బందరులో...

మొవ్వలో...

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వెల్వడం విద్యార్థి

ప్రజాశక్తి - మైలవరం : జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని వెల్వడం జడ్‌పి హెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవాడలో జరిగాయని ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఎం.వరుణ్ షాట్‌పుట్‌లో తృతీయ స్థానం సాధించాడన్నారు. ఈ నెల9 నుండి11 తేదీ వరకు చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటా డన్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వరుణును అభినందించారు.

కరాటేలో 'హర్ష' విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయ స్థాయి కరాటే పోటీలలో తిరువూరు హర్ష కరాటే కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈనెల మూడో తేదీన తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం పట్టణంలోని వరల్డ్ షంకోషి కరాటే ఇండియా షోటో ఖాన్ కరాటే సెంటర్ నిర్వహకులు జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు రెండు వేల మంది కరాటే క్రీడాకారులు(విద్యార్థులు) పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న హర్షా కరాటే విద్యార్థులు సాయి కిరణ్ రెడ్డి, షేక్ చౌహాల్, ముదిగొండ నేహి త్, గుంటురెడ్డి మణిదీప్ ప్రథమ స్థానంలో బంగా రు పతకాలు సాధించగా షేక్ వాహిద్, దేవిశెట్టి అక్షర, ద్వితీయ ద్వితీయ స్థానం, చిట్లూరి రిత్వి క్, వసికరణ్, జశ్వంత్ లు తతీయ స్థానం సాధించినట్లు సీనియర్ కోచ్ కరాటే, ఎపి చీఫ్ మోతే నాగేశ్వరరావు తెలిపారు.

మున్సిపల్ మోడల్ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సోమవారం ఉదయం తూర్పు నియోజక వర్గ పరిధిలోని 14వ డివిజన్ దర్శిపేటలో విజయ వాడ మున్సి పల్ కార్పొరేషన్ మోడల్ స్కూల్ ప్రారంభో త్సవం జరిగింది. తూర్పు నియోజక వర్గ ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై స్కూల్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఇటీవల ముగిసిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను ఒక్క ఆరోపణ రాకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించారన్నారు. ఎంఇఒ రాజశేఖర్ మాట్లాడుతూ దర్శిపేటలో మోడల్ పాఠశాల ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మైథిలి, పార్టీ నాయకులు బొప్పన భవకుమార్, సిఎచ్.సాంబయ్య, పోతంశెట్టి నాగేశ్వరరావు, జనసేన నాయకులు యడ్లపల్లి నాగరాజ్, చెరుకూరి సాంబయ్య పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌డే నిర్వహణపై చర్చ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈనెల 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు క్రీడాసంఘాల నిర్వాహకులను సూచించారు. నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహణపై శాప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో క్రీడాసంఘాల నిర్వాహకులతో సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్‌డే నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన విధివిధానాలు, ప్రత్యేక ఏర్పాట్లు, క్రీడా సదుపాయాల కల్పన, పోటీల నిర్వహణ, ఎంపికల ప్రక్రియ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ జిల్లాస్థాయి పోటీలు, 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ జోన్ స్థాయి పోటీలు, 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించాలన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు కేటగిరీల వారీగా నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశామని, విద్యాశాఖ సహాయాన్ని కూడా తీసుకుంటున్నామని వివరించారు. జాతీయ క్రీడా దినోత్సవం వేడుకల్లో సిఎం చంద్రబాబు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏవో ఆర్.వెంకటరమణ నాయక్, స్పోర్ట్స్ ఆఫీసర్ కోటేశ్వరరావు, పలు క్రీడాసంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫంగిసైడ్ బ్రాండ్ బవిస్టిన్ విజయోత్సవ వేడుక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ పరిశోధన ఆధారిత అగ్ర రసాయన సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ (సీసీపీఎల్) తన ఐకానిక్ ఫంగిసైడ్ బ్రాండ్ బవిస్టిన్ 50 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని గర్వంగా నిర్వహించినట్లు సంస్థ ఇంచార్జి జె.ప్రతాప్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సంస్థ 50 ఏళ్ల విజయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975లో ప్రవేశపెట్టిన బవిస్టిన్ భారతీయ వ్యవసాయంలో అత్యంత నమ్మకమైన, అనుభవ పూర్వకమైన అంతర్వాహిక శిలింద్ర నాసినిగా స్థిరపడిందన్నారు. దీని వ్యాప్తి గల నిరోధక, చికిత్సాలక్షణాలు పంటల ఎదుగుదలలో అన్ని దశలలో ఫంగల్ వ్యాధుల నుండి రక్షణను అందించాయన్నారు. ఇది రైతుకు అవసరమైన నమ్మకమైన సహాయకుడిగా ఎదిగిందన్నారు.

తల్లిపాల విశిష్టతను చాటిచెప్పండి : కలెక్టర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పుట్టిన నాటి నుండి తల్లి పాలివ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చనుబాలుకు అవసరమైన ఔషదం మరొకటి లేదనే విషయాన్ని ప్రజల్లో అవగాహన కల్పించేలా వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవజాత శిశువులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం మొదలైన వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ లభిస్తుందని తెలియజేయాలన్నారు. తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పెందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో ర్యాలీలు, గృహ సందర్శనలు, గర్భిణీలకు సాముహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ డిఆర్ఒ ఎం.లక్ష్మి నరసింహం, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఎస్‌కె రుక్సానా డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

విన్స్ మహిళా క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కృత్రిమ మేధస్సు అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో విన్స్ మహిళా క్లబ్‌ను ఘనంగా ప్రారంభించారు. విన్స్ క్లబ్ మహిళల సాధికారత, నాయకత్వం, నైపుణ్యాభివృద్ధి, మెంటారింగ్, నెట్‌వర్కింగ్‌కు వేదికగా నిలుస్తుంది. భవిష్యత్తులో స్పెషల్ టాక్‌లు, శిక్షణా శిబిరాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా టాస్క్ ఫోర్స్ విభాగపు అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ కె. స్రవంతి రాయ్ భద్రత, శక్తివంతమైన డిజిటల్ సాధనాలపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. ఎస్. శరవణ కుమార్, సెక్రటరీ చిత్తా అమర సుధీర్, ట్రెజరర్ గ్రంధి పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ కాజా రాఘవయ్య, ఎఐఎంఎల్ హెచ్ఒడి వి.నవ్య శ్రీ, అడ్వైజరీ కమిటీ సభ్యురాలు లక్ష్మి కళ్యాణి గుంటక పాల్గొన్నారు.

అంగన్వాడీల వినూత్న నిరసన

సిడిపిఒలకు సెల్‌ఫోన్లు తిరిగి అప్పగింత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, మైలవరం : రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అంగన్వాడీల నిర్వహణకు 5జి నెట్వర్క్ ట్యాబులు ఇవ్వాలని, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వినూత్న నిరసన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న ప్రధానమంత్రి మాత వందన యోజన పథకం పనులను నిలుపుదల చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లను తిరిగి ఐసిడిఎస్ కార్యాలయాల్లో సిడిపిఒలకు అప్పగించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని జిల్లా ఐసిడిఎస్ విజయవాడ అర్బన్ ప్రాజెక్టు, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఒ కార్యాలయాలు, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా కంకిపాడు, మొవ్వ, పామర్రు తదితర ప్రాంతాల్లో సెల్‌ఫోన్లను తిరిగి అప్పగించారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలు జరిగాయి. విజయవాడ, మైలవరంలలో జరిగిన కార్యక్రమాల్లో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సి హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు సెల్‌ఫోన్లు ఇచ్చి ఇప్పటికే ఐదేళ్లయిందని, ఫోన్లు 2 జిబి రామ్‌తో 4జి నెట్వర్క్ కలిగిన ఫోన్లో పనిచేయటం లేదన్నారు. ఈఫోన్లు ఆన్లైన్ వర్క్‌కు సహకరించడంలేదన్నారు. వీటి స్థానంలో 5జి నెట్వర్క్ కలిగిన ఫోన్లు ఇవ్వాలని కోరారు. మూడు యాప్ల కలిపి ఒకే యాప్‌గా మార్పు చేయాలని ఎప్పటి నుండో కోరుతున్నా ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. పనిభారంతో అంగన్వాడీ వర్కర్లు మానసిక వేదనకు గురవుతున్నారని, దీంతో అనారోగ్యపాలవుతున్నారని చెప్పారు. సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ఎక్కడా అమలు చేయడంలేదన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తామని మంత్రివర్గం తీర్మానించినా ఇంకా జిఒ రాలేదన్నారు. ఐదేళ్లవుతున్నా వేతనాలు పెంపు ప్రస్తావనే రావడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ నాయకులు ఎన్.నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు గజలక్ష్మి, ఉమాదేవి, ఎల్లా రాణి, జైనీరత్నకుమారి, నాగలక్ష్మి, రమాదేవి, రాణి, కోటేశ్వరి, నాగలక్ష్మి, శ్రీదేవి, శైలజ, నివాళి తదితర సెక్టార్ల లీడర్లు పాల్గొన్నారు. మైలవరంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పుష్పకుమారి, శారద, ఉపాధ్యక్షురాలు బుల్లెమ్మ, లలిత, కుమారి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** అంగన్వాడీ వర్కర్స్‌కి నాణ్యమైన 5జీ ఫోన్లు ఇవ్వాలని తమ వద్ద ఉన్న టుజీ ఫోన్లను సిడిపిఒ కార్యాలయంలో సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు ఎస్ నాగమణి, ప్రాజెక్ట్ కార్యదర్శి టి. మధు కుమారి, సిఐటియు నాయకులు బి.రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ కే.లక్ష్మి, సువర్చల, విశాలాక్షి, రత్న కుమారి, మరియమ్మ, జనమ్మా నాగచంద్రిక, పాల్గొన్నారు. **తిరువూరు :** తక్షణమే పనికిరాని సెల్ ఫోన్లు తీసుకుని, పని భారం తగ్గించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడీస్ ప్రాజెక్టు తిరువూరు కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రజ మాట్లాడారు. అనంతరం ఫోన్లను ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వర రావు, యూనియన్ నేతలు పద్మ, నాగమణి, ఉష, నజీమా, సుష్మ, పద్మ నిర్మల, లక్ష్మీకుమారి, జైశ్రీ, శివ, శ్రీలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

విజయవాడలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.